# కథావేదిక

మంచి కథల్ని మళ్ళీ మళ్ళీ చదువుకోవడం కోసం కథలన్నింటినీ ఒకే గుత్తిగా అందిస్తున్నాం

## కొడుకే కావాలా?

-శంకర్‌నాగ్

కేంద్ర, రాష్ట్రాల పౌరసరఫరాల శాఖ అధికారుల సమావేశమది. న్యూఢిల్లీలోని ఒక సుప్రసిద్ధ హోటల్‌లో జరుగుతోంది.

రెండోరోజు సమావేశం ముగుస్తుందనగా 'వెంటనే హైదరాబాద్‌లోని తన ఇంటికి ఫోన్ చేయమంటూ' ఆంధ్రప్రదేశ్ నుంచి హాజరైన వనమాలిగారికి ఓ అత్యవసరమైన సందేశం వచ్చింది. రెండు నిమిషాల తరువాత, సమావేశం జరుగుతున్న గదిలోంచి బయటకు వచ్చి తన మిత్రుడి సెల్‌ఫోన్ నుంచి ఇంటికి ఫోన్ చేశారు. అక్కడ ఆయన భార్య సుజాత ఫోనెత్తారు.

"మీ ఫోన్ కోసమే ఎదురుచూస్తున్నానండి. మన బాబిని పోలీసులు అరెస్టు చేశారట. వాడి ఫ్రెండ్స్ చెప్పారు. గాంధీనగర్‌లో ఎవరితోనో గొడవ పెట్టుకున్నాడట. మీరు త్వరగా బయల్దేరి రండి. వీలైతే అక్కడ్నించే ఫోన్లు చేసి అబ్బాయిని విడిపించే ఏర్పాట్లు చేయించండి. నాకు చాలా భయంగా ఉంది. ఏం చేయాలో తోచడం లేదు..." అన్నారామె ఆందోళనగా.

"సరే, కంగారు పడకు. వాడి స్నేహితులెవ్వరైనా ఇప్పుడు మనింట్లో ఉన్నారా? ఉంటే వాళ్ళకి ఒకసారి



## నీకూ తెలుస్తుంది

"అబ్బబ్బ... ఏమిటీ కంపు, తాగి వచ్చారా?" అడిగింది భార్య అసహ్యించుకుంటూ.

"నీవూ కాస్త పుచ్చుకో. ఎంత ఇంపుగా వుంటుందో అప్పుడు తెలుస్తుంది" చెప్పాడు భర్త.

## అర్హత

"మహిళా మండలికి నిన్నెందుకు ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నారే? ఇంకెవ్వరూ అర్హులు లేరా?" ఆరా తీసాడు భర్త.

"మరెవ్వరూ లక్ష రూపాయలు చందా ఇవ్వడానికి ముందుకు రాలేదండీ" చావు కబురు చల్లగా చెప్పింది భార్య.

## మీరే

"తమకే అన్నీ తెలుసునన్నట్లు ప్రవర్తించే వారెవర్రా?" అడిగాడు ఉపాధ్యాయుడు.

"ఇంకెవ్వరు సార్. ఉపాధ్యాయులే."

## బొగ్గు

"నాకో వజ్రం తెచ్చి ఇవ్వమంటే ఇదేమిటి బొగ్గు తెచ్చి ఇచ్చారు?" కోపంగా అడిగింది భార్య, భర్తను.

"దాచి పెట్టవే. ఏదో ఒకనాటికి బొగ్గేగా వజ్రమయ్యేది" చెప్పాడు భర్త.


**-కలవకుంట్ల గురునాథపిళ్లై** (మదనపల్లె)

## పాలు

"ఏంటోయ్! నిన్న పాలు పోయడానికి రాలేదు" అడిగాడు వెంకట్రావు.

"నిన్న మా పేటకు వాటర్ సప్లై లేదండి" చెప్పాడు పాలవాడు.

**-కలవర్తి సత్యం** (ఏలూరు)




ఫోనివ్వు..." అన్నారు వనమాలి.

వెంటనే అక్కడున్న బాబి మిత్రుడొకరు ఫోన్ అందుకుని జరిగిన సంఘటన గురించి వివరంగా చెప్పాడు. పూర్తిగా విన్నాక, తప్పంతా తన కొడుకుదేనని ఆయన గ్రహించారు. ఫోన్ పెట్టేసి తన జేబులోంచి ఓ చిన్న పుస్తకం బయటకు తీశారు. అందులో ఒక నెంబరు కోసం వెతికారు. ఆ నెంబరు దొరకడంతో 'హమ్మయ్య' అనుకుని ఊపిరి పీల్చుకున్నారు. ఇంతలో సమావేశం ముగిసింది. అధికారులంతా ఎవరి బసకి వారు బయల్దేరారు.

వనమాలి తన వస్తువులను తీసుకుని హోటల్ నుంచి బయటపడ్డారు. దగ్గరలోని ఓ ఎస్.టి.డి. బూత్ నుంచి ఇందాక తను వెదికిన నెంబరుకు ఫోన్ చేశారు. అది ఆంధ్రప్రదేశ్ హోంమంత్రిత్వశాఖలో పనిచేసే ఓ మిత్రుడిది. ఆయన లైన్‌లోకి రాగానే జరిగినదంతా క్లుప్తంగా చెప్పి తన కొడుకుకి బెయిల్ ఇప్పించమని కోరారు వనమాలి. 'అలాగే'నంటూ ఆ మిత్రుడు హామీ ఇచ్చారు. రాత్రి హైదరాబాదు బయల్దేరేముందు మరోసారి ఆ మిత్రుడికి ఫోన్ చేశారు వనమాలి. బెయిల్ ఏర్పాట్లు పూర్తయ్యాయని, మర్నాడు ఉదయం బాబీని విడిపిస్తారని ఆ మిత్రుడు ధైర్యం చెప్పారు. కుదుటపడ్డ మనసుతో వనమాలి రైలెక్కారు. సీట్లో విశ్రాంతిగా కూర్చోడంతో ఆయనని జ్ఞాపకాలు చుట్టుముట్టాయి.

***

వనమాలి పుట్టింది కోనసీమలోని ఓ సనాతన భావాలున్న కుటుంబంలో. మన దేశంలో అందులోనూ తెలుగునాట ప్రబలంగా విశ్వసించే 'అపుత్రస్య గతిర్నాస్తి' అనే ఆర్యోక్తిని వీరి కుటుంబం కూడా బాగా నమ్ముతుంది. వాళ్ల వంశంలో ఆయన వరకు కూడా అందరికీ తొలి సంతానం మగపిల్లలే. వనమాలికీ ఓ చెల్లెలు పుట్టినా, ఆ పిల్ల ఎక్కువ కాలం బ్రతకలేదు. మగ సంతానం అంటే బాగా వ్యామోహం ఉన్న కుటుంబం వాళ్లది. ఆడపిల్లలైతే చిన్నప్పటి నుంచీ అంతా వ్యయమేనని, అదే మగ పిల్లలైతే వాళ్ల మీద ఖర్చు చేసినదంతా తిరిగి పొందడమే కాక, ఇంకా ఎన్నో రెట్లు పొందే అవకాశం ఉంటుందని వారు భావించేవారు. పైగా పెళ్లి చేసి పంపాక ఆడపిల్ల వైవాహిక జీవితంలో ఏవైనా సమస్యలొస్తే, ఆమె తిరిగి పుట్టింటికి రావల్సిందేనని, మళ్లీ అదో భారమని వాళ్ల అభిప్రాయం. పరాయి ఇంటికి వెళ్లిపోయే ఆడపిల్ల ఖర్చు దండగగా వనమాలి కుటుంబం భావించేది. రాబడి తెచ్చే కొడుకులైతే, జీవిత చరమాంకంలో బాగా చూసుకుంటారని వారి నమ్మకం. దాంతో వాళ్ల ఇంట్లో తరతరాలుగా ఆడపిల్లలపై చిన్నచూపు కొనసాగుతోంది.

వనమాలి చదువు పూర్తయ్యాక పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్ష రాసి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో హైదరాబాదులో ఉద్యోగం సంపాదించారు. ఉద్యోగం వచ్చిన రెండేళ్లకి మేనత్త కూతురు సుజాతని పెళ్లి చేసుకోమన్నారు పెద్దలు. సుజాత పెద్దగా చదువుకోకపోయినా దగ్గర సంబంధమని ఒప్పుకున్నాడు వనమాలి. కానీ వాళ్ల దురదృష్టం పెళ్లయి ఏడేళ్లయినా వాళ్లకి సంతానం కలుగలేదు. పిల్లల కోసం, అందులోను మగపిల్లల కోసం వాళ్లిద్దరూ తపించిపోయే వారు. చివరికి వాళ్ల నిరీక్షణ ఫలించి సుజాత గర్భం దాల్చింది. నెలలు నిండాక ప్రసవం కోసం ఓ ప్రభుత్వాసుపత్రిలో చేరింది. కోరుకున్నట్లుగానే వాళ్లకి మగపిల్లాడు పుట్టాడు.

ఆ పిల్లాడికి 'చక్రధర్' అని పేరు పెట్టినా, ఇంట్లో 'బాబీ' అని పిలిచే వాళ్లు. లేకలేక పుట్టినవాడు కావడంతో బాగా గారాలు చేశారు. తర్వాత ఇక సంతానం కలగకపోవడంతో, బాబీ ఆడింది ఆట, పాడింది పాట అయింది. అతి గారాబం వల్ల బాబీకి పెంకితనం, మంకుపట్టు అలవడ్డాయి. చదువులో పదో తరగతి వరకు ఓ మాదిరిగా నెట్టుకొచ్చాడు. స్నేహితుల ప్రోద్బలంతో ఇంటర్‌లో బై.పి.సి.గ్రూప్‌లో చేరాడు. స్నేహితులంతా చేరుతున్నారంటూ ప్రైవేట్లలోను, ఇంటర్ రెండో సంవత్సరంలో ఎంసెట్ కోచింగ్‌లోను చేరాడు. కానీ సైన్సు బుర్రకెక్కక ఇంటర్ మూడేళ్లకి గాని పాసవ్వలేకపోయాడు బాబీ. తర్వాత బి.కాంలో చేరాడు.

"కామర్స్ చదువుతున్నావుకదా, సి.ఎ. కోచింగ్ తీస్కో" అంటూ వత్తిడి చేశారు కొత్త మిత్రులు. రెండు నెలలు వెళ్లాడో లేదో సిలబస్ కష్టంగా ఉందంటూ సి.ఎ చదవడం మానేశాడు. ఎంత సేపు మిత్రులు ఏం చేస్తే అదే చేద్దామనుకోవడమే తప్ప తన శక్తి సామర్థ్యాలను బాబీ స్వయంగా విశ్లేషించుకోలేదు. కాలం గడిచే కొద్దీ చదువబ్బలేదు సరికదా, పోకిరీగా తయారయ్యాడు. అల్లరి మూకలతో కలసి తిరగడం, అమ్మాయిలను ఏడిపించడం, చిన్న చిన్న దౌర్జన్యాలు చేయడం వంటివి బాబీకి నిత్యకృత్యమై పోయాయి. విద్యార్థిగా విఫలమైనా, కనీసం ఎదిగిన వ్యక్తిగానైనా జీవితంలో నిలదొక్కుకునేందుకు బాబీ ప్రయత్నించలేదు. చిన్నతనంలో బాబీని వనమాలి ఎన్నిసార్లు మందలించినా సుజాత పడనిచ్చేది కాదు. "కాస్త వయసొస్తే వాడే తెలుసుకుంటాడు" అని అనేది. బాబీ పెరుగుతున్న కొద్దీ తండ్రితో మాట్లాడ్డం తగ్గించేశాడు. తనకేం కావాలన్నా తల్లిద్వారా చెప్పి చేయించుకునే వాడు.

బాబీ పెడమార్గం పడుతున్నాడని సుజాత గ్రహించకపోలేదు. కానీ కొడుకుపైన అతి ప్రేమ ఆమె బలహీనత. బాబీ ప్రవర్తనని మార్చాలని వనమాలి ఎన్నిసార్లు ప్రయత్నించినా, ఆ యత్నాలన్నీ విఫలమయ్యాయి. వయసు పాతికేళ్లు దాటినా బాధ్యతారాహిత్యంగా ఉంటూ తల్లిదండ్రులకో సమస్యగా తయారయ్యాడు బాబీ.

★★★

జ్ఞాపకాలతో వనమాలి మనసు బరువెక్కిపోయింది. రైలు ఏదో పెద్ద స్టేషన్‌లో ఆగింది. ఆయనకు నిద్రపట్టక కిందకి దిగి ఓ కప్పు కాఫీ తెచ్చుకున్నారు. కాఫీ తాగి తిరిగి తన బెర్త్‌పై వాలారు. ఆలోచనలు తిరిగి ఆయనను ఆవరించాయి.

★★★

గతంలో చేసిన పాపాలు మనిషిని వెంటాడుతాయంటారు. ఎప్పుడో పాతికేళ్ల క్రితం చేసిన పాపం ఇప్పుడు బాబీ రూపంలో తమను వేధిస్తున్నట్లుగా వనమాలి భావించసాగారు. ఆనాడు ఆయన చేసిన తప్పు ఒక్కరికీ తప్ప, ఇంకెవరికీ, చివరికి ఆయన భార్యకి కూడా తెలియదు. మగబిడ్డపై మోజుతో ఏ తండ్రి చేయలేని ఘోరానికి పాల్పడ్డారు వనమాలి. నిజానికా రోజు సుజాత ప్రసవించినది ఓ ఆడపిల్లను. ఆడపిల్లను కన్నందుకు తనని, సుజాతని తమ వాళ్లంతా ఎద్దేవా చేస్తారని భయపడి, బంధువర్గంలో తాము లోకువైపోతామని భ్రమ పడి, ఓ నర్సుకి డబ్బు ఆశ చూపి పక్క మంచం మీది స్త్రీకి పుట్టిన అబ్బాయిని తన సంతానంగాను. తన పాపను వాళ్ల కూతురిగాను మార్పు చేయించారు వనమాలి. ఇద్దరి ప్రసవం ఒకే గదిలో, ఒకే సమయంలో జరగడంతో తన చాకచక్యంతో వైద్యులను, తల్లులనూ ఏమార్చిందా నర్సు. జరిగిన తారుమారును ఎవరూ గుర్తించకపోవడంతో ఇద్దరూ ఊపిరి పీల్చుకున్నారు. నర్సుకి ఇస్తానన్న డబ్బు ముట్టజెప్పి, పిల్లాడి అసలు తల్లిదండ్రుల వివరాలు రాసుకుని, ఆ సంగతి ఎక్కడా బయటకు పొక్కరాదని ఆమెని హెచ్చరించారు వనమాలి. ఆ తర్వాత బాబీని తన సొంత కొడుకులానే చూసుకున్నారు.

ఎవరైనా బాబీలో మీ పోలికలు లేవేమని అడిగితే బంధువుల పోలికలు వచ్చుంటాయంటూ ఆ ప్రస్తావనని దాటవేసే వారు వనమాలి. కాలం గడుస్తోంది. ఏ ఉద్దేశంతో అయితే మగపిల్లాడిని సొంతం చేసుకున్నారో, అది నెరవేరకపోగా, ఎప్పటికప్పుడు కొత్త సమస్యలని తెచ్చిపెడుతోంది. ఆయనలో అపరాధభావం ఉన్నా దాన్ని హృదయాంతరాలలో అణచిపెట్టేశారు. ఈ రోజు జరిగిన సంఘటనతో ఆయనలో పశ్చాత్తాపం మొదలైంది. చేసిన పాపం చెప్పుకుంటే కొంత తగ్గుతుందన్న విషయం ఆయనకు స్ఫురించింది. అయితే ఎవరికీ చెప్పుకోవాలో ఆయనకీ తోచలేదు. 'సుజాతకి చెబితే...ఏమో తను ఎలా ప్రతిస్పందిస్తుందో? బయటివారికెవరికైనా చెబితే లేనిపోని రాద్ధాంతం జరగవచ్చు. కనీసం బాబీ అసలు తల్లిదండ్రులకైనా ఈ నిజం చెప్పేయాలి' అని అనుకున్నారు వనమాలి. తన కన్నకూతురు ఎలా ఉందో తెలుసుకోవాలనుకున్నారు. తేలికబడ్డ మనసుతో నిద్రకుపక్రమించారు.


★★★

హైదరాబాదు చేరాక వనమాలి తన మిత్రుడిని కలిసి బాబీకి బెయిల్ ఇప్పించినందుకు కృతజ్ఞతలు చెప్పారు. చిన్న కేసే కాబట్టి పోలీసులతో పెద్దగా ఇబ్బందేమీ లేదని ఆ మిత్రుడు చెప్పారు. వనమాలి సాయంత్రం ఆఫీసు నుంచి ఇంటికి వచ్చాక అటకమీది భోషాణం లోంచి ఓ పాత డైరీ బయటకు తీశారు. అందులోని పేజీలు తిరగేయసాగారు. సుజాతకి ఇదంతా చిత్రంగా అనిపించింది.

"ఆ పాత డైరీలో ఏం వెదుకుతున్నారు?" అని అడిగారు. వనమాలి సమాధానం చెప్పకుండా ఆ ప్రస్తావనని దాటేశారు.


ఆయన మర్నాడు ఆఫీసుకి వెళ్లకుండా ఓ వారం రోజులు సెలవు పెట్టారు. 'పాతికేళ్ల క్రితం నాటి చిరునామాలోని ఇంట్లోనే వాళ్లు ఇప్పటికీ ఉంటారా అనేది అనుమానమే. కానీ వెదకడంలో తప్పులేదుగా' అని అనుకుంటూ. ఆ ఇంటికి వెళ్లి ఓనరుని కలిశారు వనమాలి. ఆయన బాగా వృద్ధుడవ్వడంతో అప్పట్లో తన ఇంట్లో అద్దెకున్న రాఘవ, కమల ఇప్పుడెక్కడున్నారో జ్ఞాపకం చేసుకోలేకపోయారు. పాప పుట్టిన ఏడాదికి రాఘవకీ బదిలీ అయిందని ఇక్కడి నుంచి వెళ్లిపోయారని మాత్రం చెప్పగలిగారాయన. అప్పట్లో రాఘవ పనిచేసిన స్టేట్‌బ్యాంకుకీ వెళ్లి అతడి వివరాలు అడిగారు వనమాలి. ప్రస్తుతం ఈ బ్రాంచిలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ రెండు మూడేళ్ల క్రితమే చేరారు. దాంతో వాళ్లెవరూ రాఘవ ఎక్కడున్నదీ చెప్పలేకపోయారు. వనమాలి నిరాశ చెందారు. ఇంతలో బ్యాంకు మేనేజరు వనమాలికి ఓ సలహా ఇచ్చారు.

"మా జోనల్ ఆఫీసు సికింద్రాబాద్‌లో ఉంది. మీరు అక్కడకి వెళ్లి సిబ్బంది వ్యవహారాలు చూసే ఆఫీసర్ని రాఘవగారి గురించి అడగండి" అని



## మనస్సాక్షి

చోకర్ బాలీ చిత్రంతో తనకి బాలీవుడ్‌లో మంచిరోజులు వస్తాయంటోంది అందాలభామ రైమాసేన్. 'ఈ చిత్రంలో నా పాత్ర చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. డిజైనర్ డ్రెస్సులు ధరించి చెట్ల వెంట, పుట్టల వెంట తిరిగే అమ్మాయిగా కన్పిస్తానీ చిత్రంలో. నా సినిమాలన్నింటిలోకి ఈ చిత్రం గొప్ప పేరు తెస్తుంది. ఆ క్రెడిట్ అంతా దర్శకులు రితూపర్ణ్ ఘోష్‌కే దక్కుతుంది. నా మనఃస్సాక్షి ఆదేశాల మేరకే నేనీ చిత్రంలో నటించాను' అంటోంది రైమా. అన్నట్టు ఈ చిత్రంలో తన నటనకి మిక్కిలి ప్రశంసలు లభిస్తాయన్న ఆశాభావంతో ఉందీమె.



## ఆయుష్షుని తగ్గించే 'నిద్రలేమి'

నిద్రకుపక్రమించిన తర్వాత నిద్రలోకి జారుకోడం కోసం 30 నిమిషాల సమయం తీసుకునే వారు, పక్కపై ఒరిగిపోగానే నిద్రలోకి జారుకునే వారి కంటే రెండింతలు ఎక్కువగా ఆయుష్షుని తగ్గించుకుంటున్నారని 'పిట్స్‌బర్గ్ యూనివర్సిటీ' పరిశోధకులు చెపుతున్నారు. నిద్రలేమి పలు వ్యాధులకు ప్రధాన కారణం. కాబట్టి నిద్రను దూరం చేస్తున్న శారీరక అనారోగ్యాన్ని వెంటనే గుర్తించి చికిత్స చేయించుకోవాలి. మానసిక అనారోగ్యమే కారణమైతే, కారణాన్ని గ్రహించి, పరిష్కారం చేసుకుని మనసును ప్రశాంతంగా ఉంచుకోగలగాలి. రోజుకు కనీసం 8 గంటలు నిద్రపోవాలి.

## సరికొత్త 'బేండ్ ఎయిడ్'లు

వర్జీనియా కామన్వెల్త్ ఇంజనీర్లు గాయాలు, దెబ్బలపై వేయగల 'ఫైబ్రస్ మెష్'తో తయారైన బేండ్ ఎయిడ్లను రూపొందించారు. ఈ బేండ్ ఎయిడ్‌లు రక్తస్రావాన్ని నిరోధించడంతో పాటు కొత్త కణాల పెరగుదలకు తోడ్పాటును అందిస్తాయి. ఓహియో స్టేట్ యూనివర్సిటీకి చెందిన 'చందన్ సీన్' అనే డాక్టరు గాయానికి స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను చేరవేయగల బేండ్ ఎయిడ్‌లను రూపొందిస్తున్నారు. మిగిలిన రక్తనాళం గాయానికి ఆక్సిజన్‌ను సరఫరా చేయలేదు. కాబట్టి బేండ్ ఎయిడ్ ద్వారా ఆక్సిజన్‌ను గాయానికి అందించగలిగితే, అక్కడి కణాలు పెరగడానికి తగినంత శక్తి సమకూర్చవచ్చు. తద్వారా గాయం త్వరితగతిన మానిపోతుంది.

-కవిత

చెప్పారు. మేనేజర్‌కి ధన్యవాదాలు చెప్పి జోనల్ ఆఫీసుకి చేరారు వనమాలి. సంబంధిత అధికారిని కలిసి తనని తాను పరిచయం చేసుకున్నారు.

"నా మిత్రుడు రాఘవ దాదాపు పాతికేళ్ల క్రితం మీ 'బార్కస్' బ్రాంచిలో పనిచేసేవాడు. కొన్ని కారణాల వల్ల మేము విడిపోయాం. తర్వాత వాడికి అక్కడ్నించి బదిలీ అయిందని తెలిసింది. ఇప్పుడు రాఘవ ఏ బ్రాంచిలో పనిచేస్తున్నాడో చెబుతారా?'' అని అడిగారు వనమాలి.

కంప్యూటర్‌లోంచి రాఘవ వివరాలు వెతికితీశారు ఆ అధికారి. రాఘవ ప్రస్తుతం ముంబయిలోని 'ఘాట్‌కోపర్' బ్రాంచిలో సీనియర్ మేనేజరుగా పనిచేస్తున్నాడని చెప్పారా అధికారి. రాఘవ ఇంటి అడ్రసు, బ్యాంకు అడ్రసు, ఫోన్ నెంబర్లు తీసుకుని ఆ అధికారికి ధన్యవాదాలు చెప్పి ఇంటికి బయల్దేరారు వనమాలి.

దారిలో నాంపల్లి స్టేషన్ దగ్గర ఆగి మరుసటి రోజుకి ముంబయికి రైల్లో రిజర్వేషన్ ఏదైనా దొరుకుతుందేమోనని ప్రయత్నించారు. అదృష్టవశాత్తు సీటు దొరికింది.

★★★


"ఏంటండి భోజనానికి కూడ రాకుండా పొద్దున్నుంచి ఎక్కడికి వెళ్లారు? అంత ముఖ్యమైన పనులేమున్నాయి?'' అని అడిగింది సుజాత వనమాలికి మంచినీళ్లు అందిస్తూ.

"పనిమీద వెళ్లాను గానీ మన పుత్రరత్నం ఇంట్లోనే ఉన్నాడా?'' అడిగాడు వనమాలి.

"ఇప్పటిదాకా ఉన్నాడు. మీరొచ్చే ముందే బయటకి వెళ్లాడు. వాడికి లక్ష రూపాయలు కావాలిట. స్నేహితులతో కలిసి వ్యాపారం చేస్తాడట. మీకు చెప్పమన్నాడు'' అంది సుజాత.

"లక్ష చాల్తాయా అయ్యగారికి? లేకపోతే ఇంకో లక్ష కావాలా?'' వెటకారంగా అని "క్రిందటిసారి కేబుల్ టీవీ ఆపరేటర్‌గా పెట్టిన పాతికవేలు గంగలో కల్సిపోయాయి. ఈసారేం వ్యాపారం చేస్తాడట? నీకేమైనా చెప్పాడా?'' అని అడిగారు వనమాలి.

"వాడు, వాడి స్నేహితులు కలిసి అవేవో లో బడ్జెట్ యూత్ సినిమాలు తీస్తారట! వీడి ఫ్రెండ్‌కీ ఫ్రెండ్ ఎవరో సినిమా ఫీల్డ్‌లో అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్నాడట. అతడి సాయంతో వీళ్లో సినిమా కంపెనీ పెడతారట'' చెప్పింది సుజాత.




"యూతు సినిమాలు వద్దు, బూతు సినిమాలు వద్దు! ఇన్నాళ్లు చేసిన నిర్వాకం చాలదన్నట్లు ఇప్పుడు ఇదొకటా? నేను ఒప్పుకోను. పైసా ఇచ్చేది లేదు. వాడిష్టం ఉన్నట్లు చేసుకోమను'' అన్నారు వనమాలి.

"పోనీ వాడికి మరో అవకాశం ఇచ్చి చూద్దామండి'' అందామె.

"సుజాతా నీకు అర్థం కావడం లేదు. సినిమా నిర్మాణం అంటే అంత తేలిక కాదు. గొప్ప గొప్ప మేధావులే దెబ్బతింటున్నారు. ఇక ఏ మాత్రం పరిజ్ఞానం లేని వీడెంత? ఓ రెండు మూడు వారాల్లో ఆ లక్షా ఖర్చు పెట్టేసి మళ్లీ ఇంకో లక్ష కావాలంటూ తయారవుతాడు. ఇదంతా డబ్బు దండగ వ్యవహారం'' అని అన్నారు వనమాలి.

"వాడు చెప్పమన్నది చెప్పాను. తర్వాత మీ ఇష్టం. మీ తండ్రీ కొడుకులిద్దరూ తేల్చుకోండి. కాఫీ తెస్తాను...'' అంటూ ఆవిడ లోపలికి వెళ్లారు. అయిదు నిమిషాల తర్వాత కాఫీతో బయటకు వచ్చారు.

కాఫీ కప్పుని అందుకుంటూ "సుజాతా, నేను ఓ మూడు రోజుల కోసం ముంబయి వెడుతున్నాను. రైపు మధ్యాహ్నమే ప్రయాణం. నావి మూడు జతల బట్టలు, తువ్వాలు, పేస్టు, బ్రష్ బ్రీఫ్‌కేసులో పెట్టు'' అని చెప్పారు వనమాలి.

"అదేంటి ఢిల్లీ నుంచి వచ్చి మూడు రోజులైనా కాలేదు. మళ్లీ ప్రయాణమా? అయినా మీకిప్పుడు బొంబాయిలో ఏం పని?'' అడిగింది సుజాత.

"మా స్నేహితుడి కూతురి పెళ్లి. శుభలేఖ ఆఫీసుకి వచ్చింది'' అంటూ స్నానానికి లేచారు వనమాలి.

ఆ రాత్రి బాబీ ఇంటికి వచ్చాక లక్ష రూపాయల గురించి తండ్రీ కొడుకులిద్దరికీ తీవ్ర వాగ్వివాదం జరిగింది. బాబీ కాసేపు అరచి, రుసరుసలాడుతూ ఇంట్లోంచి బయటకు వెళ్లిపోయాడు. ఇక ఆ రాత్రికి ఇంటికీ రాలేదు.

"పున్నామ నరకం నుంచి తప్పిస్తాడనుకున్న వాడు బ్రతికుండగానే నరకం చూపిస్తున్నాడు. వీడెప్పుడు బాగుపడతాడు కదా? అయినా పిల్లల్ని కంటాం కానీ వాళ్ల తలరాతల్ని కనలేం కదా...'' అని అనుకుంటూ బాధగా నిట్టూర్చింది సుజాత.

ఆ సామెత కన్నబిడ్డలకైతే వర్తిస్తుందేమో కానీ....

★★★

ముంబయి చేరాక స్టేట్ బ్యాంకు 'ఘాట్‌కోపర్' బ్రాంచికి వెళ్లారు వనమాలి. తీరా రాఘవ గురించి కనుక్కుంటే, అతడు సెలవులో ఉన్నట్లు తెలిసింది.

"సరే, చేసేదేముంది? ఇంటికే వెడతాను'' అని అనుకుని 'చెంబూర్'లోని రాఘవ ఇంటికి వెళ్లారు వనమాలి. ఒకే కాంపౌండ్‌లో రెండు ఇండిపెండెంట్ ఇళ్లున్నాయక్కడ. ఎంతో ఆశగా రాఘవ ఇంటి

తలుపు కొట్టబోయారు వనమాలి. కానీ గడియకి వేళ్ళాడుతున్న తాళంకప్ప ఆయనను వెక్కిరించింది. ఒక్కసారిగా నిస్సత్తువ ఆవరించింది ఆయనను. ఇంతలో పక్కింటావిడ తలుపు తీసుకొని బయటకు వచ్చింది. చూడడానికి ఆమె తెలుగావిడలానే ఉండడంతో తనని పరిచయం చేసుకుని, రాఘువ వాళ్లెక్కడికి వెళ్లారని అడిగారు వనమాలి.

"ఓ రాఘువ కోసం వచ్చారా వాళ్లు మా చుట్టాలే! రండి. లోపలికి రండి" అంటూ తమ ఇంట్లోకి తీసుకెళ్లింది. గ్లాసుతో మంచినీళ్లు అందిస్తూ "మావారు రాఘువ ఒకే తాతకి మనవలు. మావారు మహారాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డులో పని చేస్తారు. మేము దాదాపుగా పాతికేళ్ల నుండి బొంబాయిలోనే ఉంటున్నాం. ఇంతకీ మీరే పని మీద వచ్చారు?" అని అడిగింది.

"నేను రాఘువ స్నేహితుడినమ్మా! మా ఆఫీసు పని మీద ఇక్కడికి వచ్చాను. సరే ఇంత దూరం వచ్చాను కదా, ఓ సారి వాడినీ, వాడి కుటుంబాన్ని చూసి పోదామని వచ్చాను" అని చెప్పి "వాళ్ల పెద్దమ్మాయికి పెళ్లయిందమ్మా?" అని అడిగారు.

"పెద్దమ్మాయి ఎవరు? రాఘువకి అమూల్య ఒకర్తే కూతురు. నిన్ననే వాళ్లంతా ఢిల్లీ వెళ్లారు. అమూల్య యు.పి.ఎస్.సి. పరీక్ష పాసయి ఐ.ఆర్.ఎస్.కి సెలక్టయింది. ఇన్‌కంటాక్స్ డిపార్టుమెంట్‌లో ఢిల్లీలో పోస్టింగ్ ఇచ్చారు. అమూల్యతో రెండు మూడు రోజులు గడిపిన తర్వాత రాఘువ కమల తిరిగి వస్తారు" చెప్పిందామె. తన కన్నకూతురు అంతటి ఘనత సాధించినందుకు వనమాలి పొంగిపోయారు.

"పాప ఐ.ఆర్.ఎస్.పాసయ్యిందా? ఎంత శుభ వార్త చెప్పావమ్మా! చాలా కాలంగా మేము అసలు కలుసుకోలేదు. అందువల్ల వీళ్ల వివరాలేవీ నాకు తెలియవు" అన్నారు వనమాలి.

"రాఘువ త్వరలో స్వచ్ఛందంగా పదవీ విరమణ చేసి అమూల్య దగ్గరికి వెళ్లిపోతారట" చెప్పిందామె.

"ఆహా అలాగా! మీ ఇంట్లో రాఘువ వాళ్ల ఫోటో ఏదైనా ఉందమ్మా?" అని అడిగారామెను. బదులుగా ఉన్నాయన్నట్లు తలూపుతూ లోపలికి వెళ్లి ఓ ఫోటో తెచ్చిందామె.

"రెండు నెలల క్రితం మేమంతా ఎగ్జిబిషన్‌కి వెళ్లినప్పుడు అక్కడ తీయించుకున్న ఫోటో ఇది" అంటూ దాన్ని వనమాలి చేతికిచ్చింది. ఫోటోలో ఆమె పక్కగా నిల్చున్న ఆయనను ఆవిడ భర్తగా గ్రహించారు వనమాలి. ఇంకా ఆ ఫోటోలో రాఘువ, కమల, అమూల్య ఉన్నారు. అమూల్యని చూస్తే పాతికేళ్ల నాటి సుజాతలానే కనిపిస్తోంది. శ్రద్ధగా పరిశీలిస్తే రాఘువ రూపురేఖలు బాబీకి సరిపోతున్నాయి. ఇంతలో ఆవిడ లోపలికి వెళ్లి కాఫీ తెచ్చింది. దాన్ని తాగి ఆవిడకీ ధన్యవాదాలు చెప్పారు వనమాలి.

"మరి నేను వెళ్లొస్తానమ్మా! రాఘువకి చెప్పండి. వాడి దగ్గర నా అడ్రసు ఉంది. ఈసారి హైదరాబాద్ వస్తే మా ఇంటికి తప్పకుండా రమ్మనండి" అంటూ సెలవు తీసుకున్నారు వనమాలి.

తను కన్న ఆడపిల్ల ఐ.ఆర్.ఎస్.పాసయినందుకు గర్వించాలో, లేక తను పెంచిన మగపిల్లాడు దద్దమ్మగా మారినందుకు బాధపడాలో ఆయనకు అర్థం కాలేదు. రాఘువ, కమలతో పోల్చుకుంటే తల్లిదండ్రులుగా తను, సుజాత విఫలమైనట్లే.

ఎప్పుడో, ఏదో పుస్తకంలో చదివిన వాక్యాలు ఆయనకు జ్ఞాపకం వచ్చాయి.

"పిల్లలు ద్రవపదార్థంలాంటి వాళ్లు. ద్రవాన్ని ఏ మూసలో పోస్తే ఆ ఆకారమే వస్తుంది. స్వీయ బాధ్యత, ఆత్మవిశ్వాసం, వినమ్రత, ఇతరులను అనవసరంగా బాధించకపోవడం, అందరి పట్ల ఆదరణాభావం కలిగి ఉండడం లాంటి జీవన విలువలను పిల్లలు అలవర్చుకునేలా చూడాల్సింది తల్లిదండ్రులే. పెద్దల పెంపకమే పిల్లల నడతని శాసిస్తుంది..."

మనసు చెదిరిన ఆయన బాధగా నిట్టూర్చారు. "పోనీ రెండు రోజులు ఇక్కడే ఆగి రాఘువకి నిజం చెప్పేయనా?" అని తనలో తానే అనుకున్నారు. ఆలోచనలు తెగక కాసేపు చల్లగాలిలో సేద దీరుదామని దగ్గరలోని పార్కులోకి నడిచారు.

ఆయనలో అంతర్మథనం మొదలైంది.

"రాఘువకి నిజం చెప్పేస్తే నా మనోభారం తగ్గుతుంది. కాని ఇంత సంతోషంగా ఉన్న వీళ్ల జీవితాలలో కల్లోలం రేపే హక్కు నాకెక్కడిది? ఎప్పుడో పాతికేళ్ల క్రితం జరిగిన సంఘటనను ఇప్పుడు బయటపెట్టి నేను సాధించేదేముంది? పైశాచిక ఆనందం తప్ప! సంతోషాన్ని అందరితో పంచుకోవచ్చు. కానీ సొంత బాధల్ని ఇతరులపై రుద్దడం ఏం న్యాయం?..." ఇలా సాగాయి ఆయన ఆలోచనలు. కాసేపటికి ఆయన ఆలోచనలు ఓ కొలిక్కి వచ్చాయి. రాఘువని కలవకుండానే హైదరాబాద్ వెళ్లిపోవాలని నిశ్చయించుకున్నారు.

'పిల్లలలో జన్మతః వచ్చే సంస్కారాల కన్నా, పెంపకంలో వాళ్లు అలవర్చుకునే సంస్కారాలే బలీయమైనవి. అలాంటప్పుడు సంతానం ఎవరైతే నేం? కొడుకే కావాలా?

★



## తీరిన కోరిక

తోటితారలతో కలిసి ఆనందాన్ని పంచుకునే టైం చాలామందికి రాదు. ఆ వచ్చిన టైంని సద్వినియోగం చేసుకునే తారల్లో సుస్మితాసేన్ ఒకరు. ఈమధ్య ఓ సినిమా ప్రీమియర్‌లో తనని కలిసిన షబానాతో ముచ్చట్లాడింది. మిస్ యూనివర్స్‌గా ఎంపికైన తర్వాత ఎప్పుడైనా కాసేపు షబానాతో కలిసి గడపాలన్న ఆకాంక్ష ఇప్పటికి తీరింది అంటోంది సుస్. 'ఆమె నాకు స్ఫూర్తి. ఖాళీ సమయాల్లో ఆమె సినిమాలు ఎక్కువగా తీసుకుంటాను. మనస్ఫూర్తిగా అంటున్న మాట ఇది' అని చెబుతున్న సుస్మితా మాటతీరులో మార్పు కొట్టొచ్చినట్టు కన్పిస్తోంది.

